# ఊరించి.. ఉసూరుమనిపించి!



అర్జెంటీనా సాకర్ స్టార్ లియోనల్ మెస్సీ 'గోట్' షో ఆదిలోనే ఊరించి ఉసూరుమనిపించింది. కోల్‌కతాలో మెస్సీ పర్యటన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీయగా, హైదరాబాద్ షో.. సోసోగా సాగింది. కోల్‌కతా ఘటన దృష్టిలో పెట్టుకున్న నిర్వాహకులు హైదరాబాద్‌లో అది పునరావృతం కాకుండా అభిమానులపై తీవ్ర ఆంక్షలు విధించారు. చిన్నా, పెద్ద లేకుండా తమ అభిమాన ఆటగాన్ని ప్రత్యక్షంగా చూద్దామనుకున్న ఫ్యాన్స్‌ను ఇబ్బందులకు గురిచేశారు. వాటర్‌బాల్స్‌ను స్టేడియంలోకి తీసుకురాకుండా అడ్డుకున్న నిర్వహకులు కనీసం ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఊదరగొట్టిన దానికి పూర్తిగా భిన్నంగా మెస్సీ హైదరాబాద్ పర్యటన కొనసాగింది. స్టేడియం మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల పేరిట అభిమానులను విసిగించారు. సీఎం రేవంత్‌రెడ్డి వన్ మ్యాన్ షోతో సహచర మంత్రులు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు.


# చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

నిజామాబాద్
ఆదివారం
14.12.2025

సంపుటి : 16 సంచిక: 80
పేజీలు: 5 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్


# నేడే రెండో విడత పోలింగ్

రెండో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది


శుక్రవారం సాయంత్రమే ప్రచార పర్వం ముగిసింది

ఈరోజు ఉదయం నుంచి పోలింగ్ జరుగుతుంది

2 గంటలకు తర్వాత ఫలితాలను వెల్లడిస్తారు

3,911 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి

57,22,565 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు




**రాష్ట్రంలో రెండో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. శుక్రవారం సాయంత్రమే ప్రచార పర్వం ముగిసింది. ఈరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుంది. 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించి, ఫలితాలను వెల్లడిస్తారు. ఆ వెంటనే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. రెండో విడతలో మొత్తం 4,332 సర్పంచ్ స్థానాలకుగాను 415 చోట్ల ఏకగ్రీవమయ్యాయి. రిజర్వేషన్లు, ఇతర కారణాలతో 5 గ్రామాల్లో ఒక్క నామినేషన్ కూడా రాలేదు.**

**దాంతో 3,911 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. 13,128 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక రెండో విడతలో 38,342 వార్డుసభ్యుల స్థానాలు ఉండగా, 8,304 సీట్లు ఏకగ్రీవమయ్యాయి. 107 వార్డుల్లో నామినేషన్లు రాలేదు. దీనితో 29,903 వార్డులకు ఎన్నికలు జరుగుతుండగా, 78,158 మంది బరిలో ఉన్నారు. మొత్తంగా 57,22,565 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్‌కు ముందు అంటే శనివారమే సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.**

**చట్టం, స్టేట్ బ్యూరో:**

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతుగా నిలిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా.. ఇప్పుడు తొలి విడత పంచాయతీ ఫలితాల్లోనూ కాంగ్రెస్‌కే జైకొట్టింది. ఉమ్మడి జిల్లాలో 351 పంచాయతీలకు ఎన్నికలు జరిగితే.. 223 సర్పంచ్ పదవులను కాంగ్రెస్ మద్దతుదారులే కైవసం చేసుకున్నారు. బీఆర్‌ఎస్ వారు 73 చోట్ల, వామపక్షాలు, టీడీపీ, స్వతంత్ర అభ్యర్థులు కలిపి 55 చోట్ల విజయం సాధించారు. బీజేపీ మద్దతుదారులు ఒక్కరు కూడా గెలవలేదు. ఇక రాష్ట్రంలోనే పెద్ద పంచాయతీ అయిన భద్రాచలం సర్పంచ్‌గా కాంగ్రెస్ బలపర్చిన పూనెం కృష్ణ విజయం సాధించారు. ఇక్కడ మొత్తం 40,768 ఓట్లకుగాను 19,838 ఓట్లు పోలవగా.. గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు లెక్కింపు జరిగింది.

ఖమ్మం జల్లా మధిర మండలం వంగవీడు పంచాయతీలో ఓట్ల లెక్కింపు గందరగోళం రేపింది. మొదట బీఆర్‌ఎస్ అభ్యర్థి దొండపాటి నాగమణి 3 ఓట్లతో గెలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. రీకౌంటింగ్‌లో 2 ఓట్ల మెజారిటీయే వచ్చినట్లు తెలిపారు. ఇతర అభ్యర్థుల డిమాండ్‌తో మళ్లీ రీకౌంటింగ్ చేసి కాంగ్రెస్ మద్దతుదారు సిద్దిపోగు ప్రసాద్ 4 ఓట్లతో గెలిచినట్టు ప్రకటించారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రకటించారు.



మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. గత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అభ్యర్థులే కరువైన పరిస్థితి ఉంది. కానీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు గట్టిపోటీనిచ్చారు. గజ్వేల్ నియోజకవర్గంలోని 119 గ్రామాల్లో 53 సర్పంచ్ స్థానాలు బీఆర్‌ఎస్, 44 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సత్తాచాటారు. దాదాపు ఏడేళ్ల క్రితం జరిగిన పంచాయితీ ఎన్నికల్లో 90 శాతం బీఆర్‌ఎస్ మద్దతుదారులే గెలుపొందగా .. తాజా ఎన్నికల్లో మాత్రం నువ్వానేనా అన్నట్లుగా పోటీ జరిగింది.

బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్ లోక్‌సభ స్థానం పరిధిలో తొలి విడతలో 360 పంచాయతీలకు ఎన్నికలు జరగ్గా.. అందులో బీజేపీ మద్దతుదారులు గెలిచినవి 13 మాత్రమే. సుమారు 200 పంచాయతీల్లో కాంగ్రెస్ మద్దతుదారులు, 130 చోట్ల బీఆర్‌ఎస్ మద్దతుదారులు గెలుపొందారు.

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గిర్మాపూర్‌లో సంధ్యానాయక్‌కు 190 ఓట్లు, శివరాం నాయక్‌కు 189 ఓట్లు వచ్చాయి. అయితే ఇక్కడ పోలైన రెండు పోస్టల్ బ్యాలట్ ఓట్లు శివరాం నాయక్‌కు పడటంతో ఆయన ఒక్క ఓటు మెజారిటీతో సర్పంచ్‌గా గెలుపొందారు. ఇక రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో కాంగ్రెస్ మద్దతుదారు పల్లె ఆనంద్‌కుమార్‌కు, బీఆర్‌ఎస్ మద్దతుదారు ప్రేమ్‌కుమార్‌కు చెరో 793 ఓట్లు వచ్చాయి. అయితే ఆనంద్‌కుమార్‌కు 3 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు రావడంతో సర్పంచ్ పదవి వరించింది.

# వరంగల్ కాంగ్రెస్ 'తూర్పులో మార్పు' రాజకీయం

వరంగల్ తూర్పు కాంగ్రెస్‌లో అనూహ్యమైన మార్పులు

సమీకరణలు ఒక్కసారిగా మారిపోతున్నాయి

మంత్రి కొండా సురేఖ దంపతులు ఒంటరయ్యాయి

తూర్పులో పార్టీ కార్యకర్తల నుంచే వ్యతిరేకత

కొండా దంపతులకు, స్వర్ణకు మధ్య వివాదం

అయూబ్‌కు జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు

**చట్టం, స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో స్వంతపార్టీ కాంగ్రెస్‌లో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీలో నిన్నటి వరకు ఉన్న సమీకరణలు ఒక్కసారిగా మారిపోతున్నాయి. దీంతో ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో ఒంటరైన మంత్రి కొండా సురేఖ దంపతులు తాము ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సైతం ఒంటరిగా మారుతున్నారనే చర్చ సాగుతోంది. కాంగ్రెస్ పార్టీలో ప్రారంభమైన ఈ మార్పు ప్రభావం వరంగల్ జిల్లా కాంగ్రెస్ రాజకీయాలపై ప్రభావం చూపుతున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. తూర్పులో పార్టీ లేదా ప్రభుత్వ కార్యక్రమాలుగానీ తాము చెప్పినట్లే సాగాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం తాము గీసిన గీత దాటొద్దొంటూ 'పట్టు' బిగించేందుకు ప్రయత్నించిన కొండా దంపతులకు తమ అనుచరుల నుంచే వ్యతిరేకత ప్రారంభమైందన్న చర్చలు నడుస్తున్నాయి. ఈ వ్యతిరేకత నుంచే పార్టీలో సమీకరణలు మారుతున్నాయని జిల్లా రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొన్నటి వరకు కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా సురేఖ వ్యతిరేక వర్గానికి చెందిన ఎర్రబెల్లి స్వర్ణ బాధ్యతలు నిర్వహించారు. కొండా దంపతులకు, స్వర్ణకు మధ్య ఉప్పూనిప్పుగానే సాగింది. ఇటీవల నూతన డీసీసీ అధ్యక్షుల నియాకమంతో వరంగల్ తూర్పునకు చెందిన మైనార్టీ నాయకుడు అయూబ్ కు జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించి కాంగ్రెస్ పార్టీ అందరినీ ఆశ్చర్యపరిచింది. అయూబ్‌కు వర్గ ముద్రలు లేకపోవడంతో కొండా దంపతులు నూతన అధ్యక్షుడితో సఖ్యతతో వ్యవహరిస్తారని అంతా భావించారు. అయూబ్ ఆధ్వర్యంలో పార్టీ అధినేత్రి



సోనియా జన్మదినోత్సవం పార్టీ అంతాకలిపి జరిపితే కొండా వర్గం నాయకులు దీనికి దూరంగా ఉన్నారు. ఆ వర్గం వేరే కార్యక్రమాన్ని నిర్వహించారు. తూర్పులో తమ విజయానికి కారణమైన మైనార్టీలకు ప్రతినిధిగా ఉన్న ఆయూబ్‌ను సైతం కొండా వర్గం పట్టించుకోకుండా అవమానించిందనే కొత్త చర్చకు దారితీసింది. కొండా దంపతుల తీరుకు వ్యతిరేకంగా ఇప్పటి వరకు వారికి మద్ధతు తెలియజేసిన పార్టీ నాయకులతో పాటు, కొండా వ్యతిరేక వర్గం నాయకులు, అయూబ్ అనుకూలురంతా కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించి, కలిసి కట్టుగా సాగాలని నిర్ణయించడం ఇప్పుడు తూర్పులో హాట్ టాపిక్ గా మారింది. దీంతో ఒక్క సారిగా తూర్పు కాంగ్రెస్ రాజకీయాల్లో వేడిపెరిగింది. కొండ దంపతుల అనుచరుడిగా గుర్తింపు పొందిన నల్లగొండ రమేష్ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ నాయకులంతా సమావేశమై మంతనాలు జరపడం ఇప్పుడు అనూహ్యపరిణామంగా చెప్పవచ్చు. ఈ సమావేశానికి కొండా వ్యతిరేక వర్గ నాయకుడు ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బస్వరాజు సారయ్య హాజరుకావడం సీరియస్ పరిణామంగా భావిస్తున్నారు.

# విద్యార్థులు ఆసుపత్రిలో.. సీఎం ఫుట్ బాల్ ఆటలో



- సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు మండిపడ్డారు
- కలుషిత ఆహారంతో విద్యార్థులు అసుపత్రుల్లో
- సీఎం రేవంత్ రెడ్డి ఫుట్ బాల్ ఆటలో బిజీగా ఉన్నారు
- విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు
- మెస్సితో ఫుట్ బాల్ ఆడేందుకు100 కోట్లు ఖర్చు
- విద్యార్థులను ఎలా పట్టించుకుంటావని విమర్శలు

**చట్టం, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో గురుకుల పాఠశాల విద్యార్థులు వరుసగా కలుషిత ఆహారంతో అసుపత్రుల పాలవుతుంటే... రాష్ట్రానికి సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డికి అవేమి పట్టనట్లుగా ఫుట్ బాల్ ఆటలో బిజీగా ఉన్నాడని బీఆర్‌ఎస్ మాజీ మంత్రి టి.హరీష్ రావు మండిపడ్డారు. బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను హరీష్ రావు పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై, రాహుల్ గాంధీ పర్యటనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.61 సార్లు ఢిల్లీకి పోవడానికి, ఫుట్ బాల్ ఆడటానికి రేవంత్ రెడ్డికి టైం ఉంది కానీ ఆసుపత్రి పాలయిన విద్యార్థులను పరామర్శించడానికి టైం లేదా అని హరీష్ రావు ప్రశ్నించారు. మెస్సితో ఫుట్ బాల్ ఆడేందుకు మేస్త్రి 100 కోట్లు ఖర్చు చేస్తున్నాడని, 5 కోట్లతో స్టేడియం కట్టించుకున్నాడని..పిల్లలకు మాత్రం నాణ్యమైన తిండి పెట్టడం లేదు అని విమర్శించారు. ఆ డబ్బుతో పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టవచ్చు కదా అని ప్రశ్నించారు. నీ కబ్జాలకు, నీ సోకులకు, నీ కమిషన్లకు టైం సరిపోవడం లేదు.. ఇంక నువ్వు విద్యార్థులను ఎలా పట్టించుకుంటావని రేవంత్ రెడ్డిపై ఘాటు విమర్శలు చేశారు. అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులే స్వయంగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి రేవంత్ సర్కార్ పై ఫిర్యాదు చేసే దుస్థితి నెలకొందని హరీష్ రావు ఆవేదన వెలిబుచ్చారు. 20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడుతున్నానని రేవంత్ రెడ్డి అంటున్నాడని, అప్పటివరకు పిల్లలు బతికుండేది ఎట్లా అని ఆందోళన వ్యక్తం చేశారు. వరుసగా గురుకుల విద్యార్థుల ఆసుపత్రుల పాలవుతున్నప్పటికి ముఖ్యమంత్రికి కనీసం చీమ కుట్టినట్టైనా లేదు అన్నారు. ఏనాడు కూడా ఆసుపత్రి పాలైన విద్యార్థులను పరామర్శించలేదు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047 అని, ప్రచార ప్రకనల్లో తెలంగాణ రైసింగ్ .. హాస్పిటల్స్ లో విద్యార్థులు ఫాలింగ్ అని ఎద్దేవా చేశారు. అవినీతిలో రైసింగ్. అరాచకంలో రైసింగ్. అహంకారంలో లేక కబ్జాలో రైసింగ్ అని దుయ్యబట్టారు.విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాఫ్ అయ్యాడు. త్రీ ట్రిలియన్ ఎకానమీ, ఫ్యూచర్ సిటీ అని గొప్పలు చెప్పడం కాదు.. ముందు హాస్టల్ పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని డిమాండ్ చేశారు.

# వాడో పిచ్చోడు: ఈటల

తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలు బహిర్గతం

బండి సంజయ్‌పై ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు

పీఆర్వో సోషల్ మీడియా పోస్టులపై స్పందించారు

అవగాహన లేని, పిచ్చోళ్ళు పెట్టే పోస్టులని వ్యాఖ్య

కవిత విమర్శలపై మొన్నటివరకు మౌనంగా బీఆర్‌ఎస్

పార్టీ పరంగా ఏం చేయాలన్నది పార్టీ నిర్ణయిస్తుంది

**చట్టం, స్టేట్ బ్యూరో:**

ఇటీవల బీజేపీ తెలంగాణ రాజకీయాల్లో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. బండి సంజయ్ పీఆర్వో సోషల్ మీడియా పోస్టులపై ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. తాను బీజేపీ పార్టీ ఎంపీని. ఇటీవల కొన్ని సోషల్ మీడియా పోస్టులను తాను కూడా గమనించానని చెప్పారు. అవగాహన లేని, పిచ్చోళ్ళు పెట్టే పోస్టులు అవి అని వ్యాఖ్యానించారు. అవగాహన ఉన్న వ్యక్తి ఇలాంటి పోస్టులు చేస్తాడా అని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు నేరుగా బండి సంజయ్ పీఆర్వోను ఉద్దేశించినవేనని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈటల రాజేందర్ ఏ పార్టీలో ఉన్నాడో ప్రజలే తేల్చుకుంటారని ఆయన అన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు, సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా రాజకీయ నిర్ణయాలు తీసుకోవడం సరికాదని సూచించారు. పార్టీ పరంగా ఏం చేయాలన్నది పార్టీ నిర్ణయిస్తుందని, దీనిపై కాలమే తుది తీర్పు చెబుతుందని వ్యాఖ్యానించారు. ఎవరు ఏం చేస్తున్నారు, ఎవరు ఏం చెబుతున్నారు అన్నది ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందని ఈటల రాజేందర్ అన్నారు. ప్రస్తుతం తాను అన్ని విషయాలు బయటపెట్టడం లేదని, సరైన సందర్భం వచ్చినప్పుడు పూర్తి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. ముఖ్యంగా రెండో, మూడో విడత ఎన్నికలు పూర్తైన తర్వాత జరిగిన పరిణామాలన్నింటినీ ప్రజల ముందుకు తీసుకొస్తానని ప్రకటించారు. ఈ వివాదానికి కారణం హుజురాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పరిణామాలే. అక్కడ ఈటల రాజేందర్ బలపరిచిన అభ్యర్థిపై, బీజేపీ అధికారిక అభ్యర్థి గెలిచినట్లు బండి సంజయ్ పీఆర్వో వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు పెట్టినట్లు సమాచారం. ఈ పోస్టులు పార్టీ శ్రేణుల్లో అయోమయం సృష్టించడమే కాకుండా, ఈటల రాజేందర్ స్థాయిని తగ్గించే ప్రయత్నంగా భావించబడ్డాయి. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.



పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్‌లని కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పై ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఫలితాలను బట్టి అర్థం చేసుకోవాలని చెప్పుకొచ్చారు. సింగరేణిలో క్వార్టర్స్ బాగుచేయడానికి పైసలు లేవా అని ప్రశ్నించారు. సింగరేణి డబ్బులతో తన ఫుట్‌బాల్ ట్రైనింగ్ కోసం సీఎం రేవంత్‌రెడ్డి వందల కోట్లు ఖర్చు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ నేతలు కోట్ల రూపాయలు దోపిడి చేశారని కవిత ఆరోపిస్తున్నారని అన్నారు ఈటల రాజేందర్. ఆరోపణలు వస్తున్న బీఆర్‌ఎస్ నేతలపై కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేవని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వల్లకాడులా మారే పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం పేదల ఇళ్లను కూలుస్తుందా?.. పెద్దల ఆస్తులను కాపాడుతుందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గ్రామాల అభివృద్ధిలో తన వంతు సహకారం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. తన స్వగ్రామం కమలాపూర్‌లో తనను తొక్కేయాలని చూశారని ఆరోపించారు. కొంతమంది తన గురించి మాట్లాడారని.. వాళ్లను ప్రజలు తొక్కేశారని విమర్శించారు. నిస్వార్థంతో పనిచేసే తమ అభ్యర్థులను గెలిపించినందుకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యప్ప ఆరట్టు కార్యక్రమంలో పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షుడు

**శబరిమల భక్తులకు పండ్లు, నీళ్ల బాటిళ్లు పంపిణీ**



**చట్టం నిజామాబాద్:** నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ శనివారం పోచమ్మగల్లి వద్ద జరిగిన అయ్యప్ప స్వామి ఆరట్టు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజేంద్రప్రసాద్ బృందంచే నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణ అయ్యప్ప భక్తులకు పండ్లు మరియు నీళ్ల బాటిళ్లను పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ భక్తులకు సేవ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రామకృష్ణ తో పాటు జావీద్ అక్రమ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్, రాజేష్, ఆమరాజ, నాగరాజు సహా పలువురు కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బొబ్బిలి మోహన్‌ను పరామర్శించిన మాజీ మేయర్ ధర్మపురి సంజయ్



**చట్టం నిజామాబాద్:** ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మోహన్ ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ శనివారం ఆసుపత్రికి వెళ్లారు. ఆయన బొబ్బిలి మోహన్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ బొబ్బిలి మోహన్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలే

**ఎస్సై మోహన్ రెడ్డి**



**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల ప్రజలందరికీ పోలీసువారి ముఖ్య సూచనలు ఏమనగా రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులందరూ మరియు ప్రజలందరూ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసు వారికి సహకరించగలరని కోరుతున్నాము. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎవరు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించరాదని ఉల్లంఘించు వారిపైన కఠిన చర్యలు తీసుకోబడును .అవాంఛనీయ సంఘటనలు గొడవలు ఏమి జరగకుండా ప్రజలందరూ సామరస్యపూర్వకంగా స్నేహ భావంతో ఎన్నికలలో పాల్గొని ఓటు హక్కును అందరూ వినియోగించుకొని తనకు నచ్చిన అభ్యర్థులకి ఓటు వేసుకోవాలని కోరుతున్నాము. ఓటు వేసే ఓటర్లు పోలింగ్ బూత్ లోకి లోపలికి మొబైల్ ఫోన్స్ ,కెమెరాస్ ,బ్యాగ్స్ ,మ్యాచ్ బాక్స్ ,ఇంక్ పెన్సిల్ లాంటివి తీసుకెళ్లకూడదు అని ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు

# దొంగలున్నారు జాగ్రత్త

**ప్రయాణికులకు అవగాహన కల్పించిన...ఎస్సై మోహన్ రెడ్డి**



**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద బస్ స్టాప్ నందు ఉన్న ప్రయాణికులు అందరికీ మరియు బ్యాంకు వద్ద నుండి నగదు విత్ డ్రా చేసుకొని పోతున్న ప్రజలందరికీ పోలీసు వారి ముఖ్య సూచన ఏమనగా చుట్టుపక్కల ఉన్న పట్టణ పరిసర ప్రాంతాలలో అటెన్షన్ డైవర్షన్ దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయి కావున ప్రయాణికులు అందరూ బస్సులు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు మీ చుట్టుపక్కల ఉన్న వారిని గమనిస్తూ ఉండండి చిన్నపిల్లలు ఆడవాళ్లను అందర్నీ గమనిస్తూ మీ ప్రయాణం సాగించండి బ్యాంకు నుండి నగదు తీసుకెళ్లేవారు చాలా జాగ్రత్తలు పాటిస్తూ అత్యాశకు వెళ్లకుండా మీ డబ్బులను మీరు జాగ్రత్తగా తీసుకెళ్లాలి దొంగలు మీ డబ్బును బంగారంను కాజేయడం కోసం వారి దగ్గర కొంత అమౌంట్ కింద పడవేసి ఇది మీ డబ్బు అని మీకు తెలియజేసి మీ వద్ద ఉన్న నగదును బంగారంను దొంగలిస్తారు మీ నగదును మీ బైక్ డిక్కీలో పెట్టుకున్నచో దొంగలు మిమ్మల్ని బైక్ నుండి మీ మనసు మళ్లింప చేసి అందులో ఉన్న నగదును ఎత్తుకొని పోతున్నారు కావున ప్రజలందరూ జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులు ను అనుమానితులు ఎవరైనా కనిపించిన చౌ పోలీసువారికి వెంటనే సమాచారం ఇవ్వగలరని ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు .

# నూతన సర్పంచ్‌గా నేదురి ప్రేమలత నర్సయ్యకు శాలువతో ఘన సన్మానం



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం బాలరాజు పల్లి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన నేదురి ప్రేమలత నర్సయ్యను గ్రామ మహిళా అధ్యక్షురాలు లింగంపల్లి పోషవ్వ శాలువతో ఘనంగా సన్మానించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్ విధానాన్ని సక్రమంగా వినియోగించుకొని ప్రజల మద్దతుతో విజయం సాధించడం ఆనందకరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ శుభ సందర్భంగా లింగంపల్లి పోషవ్వ మాట్లాడుతూ, నూతన సర్పంచ్ నేదురి ప్రేమలత నర్సయ్య నాయకత్వంలో బాలరాజు పల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి, పారదర్శక పాలనతో సమర్థవంతమైన సేవలు అందిస్తూ, మహిళలు, యువత, రైతులు, పేద ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఐక్యంగా పనిచేస్తేనే నిజమైన మార్పు సాధ్యమని, ప్రజల ఆశల మేరకు పాలన సాగిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, పలువురు మహిళలు, గ్రామస్తులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ బలం కోల్పోయింది, బీజేపీపై ప్రజలకు విశ్వాసం!

- **దినేష్ పటేల్**
- **సర్పంచ్ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేసి 40కి 18 సీట్లు గెలిచాం**
- **బలవంతంగా కండువాలు కప్పుకుంటున్న కాంగ్రెస్**



**చట్టం ఇందూరు:** తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా మండిపడ్డారు. గతంలో ఎన్నడూ సర్పంచ్ ఎన్నికల్లో నిలబడని బోధన్ 5 మండలాలు, బాన్స్‌వాడ 6 మండలాలు మొత్తం 11 మండలాల్లో మేము తొలిసారిగా 40 స్థానాల్లో పోటీ చేసి ఇందులో ఏకంగా 18 స్థానాలు బీజేపీ కైవసం చేసుకోవడం పార్టీకి పెద్ద విజయం అని కులాచారి హర్షం వ్యక్తం చేశారు. ఓడిపోయిన మిగిలిన 22 స్థానాల్లో కూడా బీజేపీ అభ్యర్థులు కేవలం స్వల్ప ఓట్ల తేడాతోనే ఓడిపోయారు. బీజేపీ ఎక్కడ నిలబడ్డదో అక్కడ ప్రజలు మాపై పూర్తి విశ్వాసం కలుగజేశారని ఈ ఫలితాలు నిరూపించాయి అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఒరిజినల్ క్యాండిడేట్లు చాలామంది ఓడిపోయారు అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు విమర్శించారు. ముఖ్యంగా బోధన్‌లో సుదర్శన్ రెడ్డి, బాన్స్‌వాడలో పోచారం బలపరిచిన అఫీషియల్ అభ్యర్థులు కూడా ఓటమి చెందారని అన్నారు. మండల హెడ్ క్వార్టర్స్, మేజర్ గ్రామ పంచాయతీలలో గెలిచిన సానుభూతిపరులను ఇతర పార్టీల మద్దతుతో గెలిచినవారిని బలవంతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ కండువాలు కప్పుతున్నారు అని ఆయన తీవ్రంగా ఆరోపించారు తాము నిలబెట్టిన 40 మంది అభ్యర్థులు కూడా భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం ఉండి, వివిధ మండల, మోర్చాలలో పదాధికారులుగా ఉన్నవారేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి గెలిచే నిజమైన అభ్యర్థులు ఎవరున్నారో ఆ పార్టీ చూసుకోవాలి అని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి జరుగుతుంది కాబట్టి ప్రజలు బీజేపీని నమ్ముతున్నారని అన్నారు. పార్టీ గుర్తు లేకుండా పోటీ చేసినప్పుడే 45% కంటే ఎక్కువ విజయం సాధించామని రాబోయే రెండో, మూడో దశ ఎన్నికల్లో 50% కంటే ఎక్కువ విజయాలు సాధిస్తామని, సింబల్ ఎలక్షన్లలో మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పదేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? గణేష్ గుప్తాకు బీజేపీ అధ్యక్షుడి సవాల్

- **ఇందూరు అభివృద్ధికి రూ. 138 కోట్లు తెచ్చిన ధన్‌పాల్**





**చట్టం ఇందూరు:** అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తాపై బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ గుప్తా తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గణేష్ గుప్తా కేవలం జీవోలతో అభివృద్ధి జరగదని గుర్తించాలి అని హితవు పలికిన దినేష్ పటేల్ కులాచారి మా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ వచ్చిన తర్వాత ఇందూరుకు రూ. 138 కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. పదేళ్ల గణేష్ గుప్తా పాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శిస్తూ ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమా? అని ఆయన సవాల్ విసిరారు. మా నాయకులు చేస్తున్న అభివృద్ధిని చూసి నేనే తెచ్చాను అని చెప్పుకోవడం మానుకోవాలని హెచ్చరించారు. ఇకపై తమ ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని స్పష్టం చేశారు. అలాగే మాజీ ఎంపీ కవిత ఎమ్మెల్యేల మీద ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో త్వరలోనే మాజీ ఎమ్మెల్యేల బాగోతం కూడా బయటపెట్టాలని కోరుతున్నామన్నారు. మాటల రాజకీయాలు తప్ప ప్రజలకు చేసిన అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని ప్రజా సమస్యలు ఇప్పుడు రాజకీయ లాభం కోసం గుర్తుకు రావడం విచారకరమని అన్నారు. మాట్లాడే ముందు తన పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనుల లిస్టును బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మాటలతో కాదు పనులతోనే నాయకత్వం కొలుస్తారు, దానికి ఉదాహరణే మా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అని పేర్కొన్నారు. నగరంలో ఎటువంటి సమస్య వచ్చినా ముందు నిలబడే వ్యక్తి సూర్యనారాయణ అని ప్రజలకు తెలుసన్నారు. ఇంకోసారి అవాస్తవ ఆరోపణలు చేస్తే బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతనకర్ లక్ష్మి నారాయణ, నాగోల్ల లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, జిల్లా కార్యదర్శి జ్యోతి, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, కార్పొరేటర్లు ప్రమోద్ కుమార్, ఎర్రం సుదీర్, కార్యాలయ కార్యదర్శి బద్దం కిషన్, మండల అధ్యక్షులు తారక్ వేణు, ఇప్పకాయల కిషోర్, కోడూరు నాగరాజ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లిలో ఘనంగా గ్రేస్ మందిర్ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు



**చట్టం జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు పాస్టర్ బి. ఎజ్రా శాస్త్రి, నిర్మల శాస్త్రి ఆధ్వర్యంలో గ్రేస్ మందిర్ యూత్ స్థానిక రైస్ మిల్ ప్రాంగణంలో గ్రాండ్ క్రిస్మస్ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు క్రైస్తవ విశ్వాసం, సోదరభావం, సామాజిక ఐక్యతను ప్రతిబింబించేలా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేవునిపై తనకు ఉన్న నమ్మకం, విశ్వాసాన్ని ప్రజలతో పంచుకుంటూ, దేవుని రక్షణ విశిష్టతను గుర్తు చేసుకున్నారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, క్షమ, సేవా భావాలను మన జీవితాల్లో ఆచరించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమాణుగు రవికుమార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది ప్రజాస్వామ్య దేశమని, అందరూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలనే సందేశాన్ని ఇచ్చారు. ఇంత విశాలంగా, అర్థవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రేస్ మందిర్ యూత్‌ను ఆయన అభినందించారు. ముఖ్య ప్రసంగికురాలిగా బ్లెస్సి వేస్లీ పాల్గొని క్రీస్తు పుట్టుక ప్రాముఖ్యతను వివరించారు. లోక రక్షకుడు యేసయ్యే అని, క్రీస్తు ద్వారానే మోక్ష మార్గం లభిస్తుందని ఆమె వాక్యబోధలో విశదీకరించారు. క్రైస్తవ విశ్వాసంలో క్రిస్మస్ యొక్క ఆధ్యాత్మిక విలువలను ఆమె స్పష్టంగా ప్రజలకు చాటిచెప్పారు. ఈ గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో చిన్నారులు క్రీస్తు జన్మదిన సందేశాన్ని అన్యాజనులకు తెలియజేసేలా నృత్య ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. యూత్ సభ్యులు, స్త్రీల సమాజం సభ్యులు క్రిస్మస్ గీతాలను ఆలపిస్తూ వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిర్రి జగదాంబ, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, అడ్వకేట్ జువ్వాల బాపూజీ, వీరబాత్తుల ధనుంజయ్ రావు, ఆసిన్ గ్రేస్, షారోన్ గ్రేస్, డేవిడ్, టోనీ, లక్ష్మణ్, శివ, మహేష్, దుర్గారావు, జ్యోతి, శాంతి, యుపిఎఫ్ సేవకులు, యుపిఎ సేవకులు, తెలంగాణ సేవకులు తదితరులు పాల్గొన్నారు. విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేశారు.


# వెలమల చూపు సురభి గాంధీ వైపు



**చట్టం – ముస్తాబాద్ :** పద్మనాయక వెలమ సంక్షేమ మండలి ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న సురభి గాంధీ వైపు వెలమ సమాజం దృష్టి కేంద్రీకృతమవుతోంది. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రచారంలో గాంధీ ఉత్సాహంగా పాల్గొంటూ, ప్రతి మండలం, ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ సమాజ సభ్యులను ప్రత్యక్షంగా కలుస్తున్నారు. సమాజ ఐక్యత, సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న తన ప్రణాళికలను వివరిస్తూ, అందరి మద్దతు కూడగట్టే దిశగా గాంధీ ముందంజలో ఉన్నట్లు కనిపిస్తోంది. ప్రచారంలో భాగంగా పద్మనాయక కుటుంబాలన్నింటినీ కలుసుకుంటూ వారి సమస్యలను వింటూ, పరిష్కారాలపై భరోసా ఇస్తున్నారని స్థానికులు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, అన్ని గ్రామాలు ఇప్పటికే సందర్శించామని, ప్రతి చోటా ఆదరణతో పాటు విశేష స్పందన లభిస్తోందని గాంధీ పేర్కొన్నారు. ఎక్కడికి వెళ్లినా సమాజ సభ్యులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ గెలుపు నీదేనని ఆకాంక్షలు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల అమలు, యువతకు అవకాశాలు, విద్యా-ఆర్థిక అభివృద్ధి, ఐక్యత బలోపేతం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతామని గాంధీ హామీ ఇస్తున్నారు. సమాజాన్ని ఒకే తాటిపై నిలబెట్టి జిల్లా స్థాయిలో బలమైన స్వరం వినిపించాలన్న లక్ష్యంతో సాగుతున్న ఈ ప్రచారం వేగంగా ఊపందుకుంటోందని, ఎన్నికల్లో సురభి గాంధీ గారి గెలుపుపై విశ్వాసం పెరుగుతోందని పద్మనాయక వెలమ సమాజ పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో కూలీలకు ఒరిగేదేమీ లేదు

- **నిధులు పెంచాలి ..పని రోజులు పెంచాలి..కూలి పెంచాలి**
- **బి కె యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్ గార్ యోజనగా పేరు మార్చినంత మాత్రాన ఉపాధి కూలీలకు ఒరిగేదేమీ లేదని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. 2006లో యూపీఏ ప్రభుత్వం పేదరికం నిర్మూలన వలసల నిరోధాన్ని అరికట్టేందుకు ఈ పథకాన్ని ప్రారంభిస్తే మోడీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులలో కోతలు విధిస్తూ నిర్వీర్యం చేస్తున్నదన్నారు. ఉపాధి హామీ పథకానికి 2 లక్షల 70 వేల కోట్ల నిధులుకేటాయించాలని, సంవత్సరంలో 200 రోజులు పనులు కలిగించాలని, రోజుకు కనీస కూలి రూ. 700 ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం పథకం పేరు మార్చితే కార్మికులకు ఎలాంటి ప్రయోజనంలేదన్నారు. సంవత్సరంలో 125రోజుల పని దినాలు, రోజుకు కనీసకూలి 240రూపాయలకు సవరిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం కార్మికులకు నిరాశే మిగిల్చిందన్నారు. పనులు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి సంవత్సరం లక్షలాది జాబు కార్డులను తొలగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉపాధి హామీ పథకం కింద సంవత్సరంలో సగటున 50 రోజులు మాత్రమే పనికల్పించినట్టు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ పార్లమెంటులో చెప్పడంతో ఉపాధి కూలీలకు కల్పిస్తున్న పనితీరు అర్థమవుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి ఉపాధి పథకానికి నిధులు పెంచి గ్రామాలతో పాటు పట్టణాలలో కూడా పనులు కల్పించాలన్నారు. లేనిచో కార్మికుల పోరాటాలు ఉదృతమైతాయని వెంకట్రాములు హెచ్చరించారు.

# నకిలీ విత్తనాలతో రైతులు పరేషాన్

**50వేల నష్టంతో కౌలు రైతువిట్టల్ ఆవేదన**



**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో రెడ్డి విట్టల్ అనే రైతు కొన్ని సంవత్సరాలుగా సింజెంట 7884 నంబర్ వేరేటి గల మొక్కజొన్న విత్తనాలను ఆయనకు ఉన్న ఐదున్నర ఎకరాల కౌలు భూమిలో సాగు చేసాడు. సాగుచేసి 15 రోజులయినా విత్తనాలు మొలకెత్తడం లేదు మొలక శాతం తక్కువగా ఉండడంతో రైతు ఆవేదన చెందుతున్నాడు ఆయనకు ఒక మొక్కజొన్న ప్యాకెట్ ఖరీదు 2500 రూపాయలు లభించగా మొత్తం 16 బ్యాగులు కొనుగోలు చేయగా 40 వేల రూపాయలు అయ్యాయి. ఈ విత్తనాలను పక్కనున్న కామారెడ్డి జిల్లా కొడప్గల్ మండల కేంద్రంలో కొనుగోలు చేసారన్నారు. విత్తనాలను పెట్టానికి కూలీలకు 12,000,ట్రాక్టర్ దున్నకానికి 10000 ఖర్చు అయిందని,మొలకలు లేవకపోవటంతో అదే కంపెనికి చెందిన విత్తనాలు ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేయగా రైతులందరు ఆవేదన చెందుతున్నారు. దీనిపై షాప్ యాజమాన్యనికి సంప్రదించగ కంపెనీ వాళ్ళకి అడగండి అని సమాదానం ఇవ్వటంతో కంపెనీ ఎంప్లై సరైన సమాధానం ఇవ్వటంలేదని అన్నారు. దీనిపై అధికారులు స్పందించి రైతులకు న్యాయం చెయ్యాలని అన్నారు.

# స్థానిక పంచాయతీ ఎన్నికల ప్రచారం – బిచ్కుంద మండలం



**చట్టం బిచ్కుంద ;** స్థానిక పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బిచ్కుంద మండలం పరిధిలోని పలు గ్రామాల్లో జుక్కల్ మాజీ శాసన సభ్యులు శ్రీ హన్మంత్ షిండే విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

బి ఆర్ యస్ పార్టీ తరపున బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గతంలో బి ఆర్ యస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలకు జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ, గ్రామాల భవిష్యత్తు కోసం మరోసారి బి ఆర్ యస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడవద్దని, ప్రజల ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు తాను ఎల్లప్పుడూ మీ అండగా ఉంటానని హన్మంత్ షిండే భరోసా ఇచ్చారు. “మీకు ఏ సమస్య వచ్చినా నేను మీతోనే ఉంటాను. గ్రామాల అభివృద్ధే నా లక్ష్యం” అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ అభ్యర్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమానవీయ ఘటన.. చెత్తకుప్పలో కాలిన స్థితిలో పసికందు మృతదేహం



**చట్టం న్యూస్ బాన్సువాడ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ రూరల్ మండలంలోని దేశాయిపేట గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామ సొసైటీ సమీపంలో ఉన్న చెత్తకుప్పలో అప్పుడే పుట్టిన పసికందును గుర్తుతెలియని వ్యక్తులు పడేసినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. చెత్తకుప్ప నుంచి తీవ్ర దుర్వాసన రావడంతో పరిశీలించిన గ్రామస్తులు, అక్కడ కాలిపోయిన స్థితిలో పసిబిడ్డ మృతదేహాన్ని చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, పసికందు పూర్తిగా కాలిపోయి రంగు మారిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, పసికందును అక్కడ పడేసిన వ్యక్తుల కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ అమానవీయ ఘటనతో దేశాయిపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో అప్రమత్తంగా వ్యవహరించాలి

**పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



**చట్టం రామగుండం కమీషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు అంతర్గం మండలం లో ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది యొక్క చేయవలసిన పనులు, చేయకూడని పనులపై అంతర్గంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డీసీపీ మాట్లాడుతూ...ఎన్నికల భద్రత, పోలింగ్ ప్రక్రియ, కౌంటింగ్, ఫలితాలు వెల్లడి వరకు విధి నిర్వహణ అనేది సమష్టి బాధ్యతని, ఎన్నికలను విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ.. ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో దశ పోలింగ్ కు సర్వం సిద్ధం

- వంద శాతం పోలింగ్ జరగాలి
- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**చట్టం, నిజాంసాగర్ :** జిల్లాలో రెండవ దశ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లింగంపేట్, ఎల్లారెడ్డి, నిజాం సాగర్ మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించారు. రెండవ విడత ఎన్నికలు ఆదివారం డిసెంబర్ 14 వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డివిజన్ లో వార్డ్స్ మొత్తం 1654,గాందారి లో వార్డ్స్ 366, లింగం పేట్ 342, మహ్మద్ నగర్112, నాగిరెడ్డి పెట్232, నిజాం సాగర్122, పిట్లం234, ఎల్లారెడ్డి246, నామినేషన్ దాఖలు చేయని వార్డులు5 కాగ ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డులు776 లు ఉన్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ జరిగే వార్డుల బ్యాలెన్స్ 873,పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 2655, గ్రామ పంచాయతీలు మొత్తం 197,గాంధారి 45,లింగం పేట 41, మహ్మద్ నగర్13, నాగిరెడ్డి పేట27, నిజాం సాగర్14, పిట్లం26, ఎల్లారెడ్డి31, ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లు44, పోలింగ్ జరిగే గ్రామ పంచాయతీలు153,పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 506,మొత్తం ఓటర్ల సంఖ్య189177, పురుషులు90739, స్త్రీలు98435, ఇతరులు3, గాంధారి ఓటర్ల సంఖ్య40447, లింగం పేట38148, మహ్మద్ నగర్14021, నాగిరెడ్డి పేట25863, నిజాం సాగర్14279, పిట్లం35526, ఎల్లారెడ్డి20893, మొత్తం189177 ఉన్నట్లు తెలిపారు. తమకు కేటాయించిన కేంద్రాలకు సకాలం లో చేరుకొని ఎన్నికల సామాగ్రి నీ ఒకసారి చెక్ చేసుకొని సిద్ధంగా ఉండాలని,ఉదయం 7 గంటల కు పోలింగ్ ప్రారంభించి మధ్యాహ్నం1.00 గంటకు ముగించాలన్నారు. పోలింగ్ వంద శాతం జరగాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కొరకు అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. శీతాకాలం దృష్ట్యా ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, బస్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ పార్థ నరసింహా రెడ్డి ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా

**గ్రామ సర్పంచ్ అభ్యర్థి కొట్టే శ్రీవాణి రమేష్**



**చట్టం ;**దామెర మండలం పసరగొండ గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానాని సర్పంచ్ అభ్యర్థి కొట్టే శ్రీవాణి రమేష్అ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడాతూ గ్రామంలో గతంలో ఎన్నో సేవలు అందించాలని భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు. పింఛన్లు లేని వారికి పింఛన్లు ఇప్పిస్తానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్డు లేని కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం కూడా చేపడతామన్నారు. అదేవిధంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు న్యాయం చేస్తానన్నారు. ఓటర్ మహాశయులు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు..

## అలియాబాద్ గ్రామ అభివృద్దే లక్ష్యం

**సర్పంచ్ అభ్యర్థి జంగిలి కృష్ణారావు**



**చట్టం /పరకాల ;** రెండో విడతలో భాగంగా డిసెంబర్ 14న జరగనున్న అలియాబాద్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా జంగిలి కృష్ణారావు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సర్వతోముఖాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో అసంపూర్ణంగా ఉన్న రామాలయాన్ని పూర్తిచేసి, పూజారిని నియమిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ కాలనీలో సైడ్ కాలువల నిర్మాణం చేపట్టి, కరెంట్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచ వేయించి క్రింది భాగంలో సీసీ రోడ్డు వేయిస్తా మని చెప్పారు. మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణం చేపడతామని అన్నారు. గ్రామంలోని మహిళా సంఘాలను సహకార పాల డైరీలో సభ్యులుగా చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలియా బాద్ నుండి కామారెడ్డి పల్లె వరకు వీధి లైట్లు ఏర్పాటు చేస్తామని, గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని జంగిలి కృష్ణారావు స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు తనకు అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తానని ఆయన అన్నారు.

## అఖిలేష్ యాదవ్ తొ గణేష్ బిగాల మర్యాదపూర్వక భేటీ



**చట్టం నిజామాబాద్:** నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఈరోజు హైదరాబాద్లో పర్యటించిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో గణేష్ బిగాల అఖిలేష్ యాదవ్కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సమావేశం పూర్తిగా మర్యాదపూర్వకంగానే జరిగిందని, వ్యక్తిగత విషయాలపై క్లుప్తంగా చర్చించుకున్నారని సమాచారం.

## గ్రామ అభివృద్ధి గురించి వివరించండి

**అభ్యర్థులతో మాట్లాడిన పైడి ఎల్లారెడ్డి**



(**చట్టం ప్రతినిధి కామారెడ్డి**) గ్రామ అభివృద్ధి గురించి ప్రతి ఒక్క ఓటర్ ను వివరించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎలా రెడ్డి అన్నారు. శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని బిజెపి పార్టీ అభ్యర్థులతో మాట్లాడారు. అభ్యర్థులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏ ఇబ్బంది ఉన్న నాకు తెలియచేయాలని చెప్పారు. అన్ని వర్గాల వారితో మాట్లాడాలని తెలిపారు.

## నర్సక్కపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**కత్తెర గుర్తును గెలిపించాలని కోరిన నాగుర్ల**



**చట్టం/పరకాల ;** నర్సక్కపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మద్దతిచ్చిన సర్పంచ్ అభ్యర్థి కొడపాక ముత్యాలు ఐలయ్యతో పాటు వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం ఆయన గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాదుతూ... బీఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలుగా ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని, అందరూ కత్తెర గుర్తుకు ఓటు వేసి కొడపాక ముత్యాలు ఐలయ్యను, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు వేసేందుకు వస్తూ అనంతలోకాలకు

- మాగి గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు
- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం




**చట్టం,నిజాంసాగర్ :**
ఓటు వేసేందుకు వస్తూ ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడంతో నిజాంసాగర్ మండలం మాగి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఆదివారం రెండవ దశ స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామానికి చెందిన కుర్మా లింగయ్య (45) సాయవ్వ(38) సాయిలు(15) మానస(8) లు ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. హైదరాబాద్ బతుకుదెరువు కోసం వెళ్ళి సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో స్వగ్రామం లో ఓటు వేసేందుకు తమ ద్విచక్ర వాహనంపై బయలు దేరారు. దీంతో పెద్ద శంకరం పేట సమీపంలో వెనుక నుండి గుర్తు తెలియని ఓ వాహనం ఢీ కొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అయ్యప్ప ఆరట్టులో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్



**భక్తులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అన్నదానం**

**చట్టం ఇందూరు:** నగరంలోని అయ్యప్ప స్వాముల బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప పంభా ఆరట్టు మహోత్సవం ఊరేగింపు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలు ఆధ్యాత్మిక వాతావరణం మధ్య ఘనంగా జరిగింది.
ఈ మహోత్సవానికి ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప స్వామి ఆలయం వద్ద కొబ్బరికాయ కొట్టి రథాన్ని ప్రారంభించి ఆయన ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని అధికారికంగా ఆరంభించారు. అయ్యప్ప నామ స్మరణలతో శోభాయమానంగా సాగిన ఈ ఊరేగింపు రఘునాథ చెరువు వరకు సాగింది రఘునాథ చెరువు వద్ద అయ్యప్ప స్వామి విగ్రహానికి సంప్రదాయబద్ధంగా అభిషేక పూజలు స్నాన కార్యక్రమాలు మరియు విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అయ్యప్ప బృందం ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్వయంగా పాల్గొని వచ్చిన స్వాములకు తన చేతులతో బిక్ష వడ్డించారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు స్వామి ప్రసాదాన్ని స్వీకరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ధర్మం, భక్తి, క్రమశిక్షణను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. పూజా కార్యక్రమాలు పూర్తైన అనంతరం అయ్యప్ప స్వామి విగ్రహాన్ని మళ్లీ ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లారు. ఆలయంలో సాయంత్రం సంప్రదాయబద్ధంగా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ మొత్తం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొని భజనలతో భక్తి పారవశ్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ చైర్మన్ భక్తవత్సలం, స్వాములు మంచాల జ్ఞానేందర్ గుప్తా, గజవాడ ఆగమయ్య, యాంసాని రవీందర్, నేతి శేఖర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మి నారాయణ, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవునూరి ప్రభాకర్, బొడ్డు రాములు చేతుల మీదుగా నేదురి ప్రేమలత నర్సయ్యకు ఘన సన్మానం



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** బాలరాజు పల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా నేదురి ప్రేమలత నర్సయ్య గెలుపొందిన శుభ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు అవునూరి ప్రభాకర్, బొడ్డు రాములు ఆమెను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాలరాజు పల్లి గ్రామ ప్రజలకు సర్పంచిగా చక్కటి సేవలు అందిస్తూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ విధానం వల్ల మహిళలకు పాలనలో అవకాశం లభించడం ఎంతో శుభ పరిణామమని వారు పేర్కొన్నారు. మహిళలు పాలనలో ముందుకు రావడం ద్వారా సమాజంలో సమానత్వం, న్యాయం మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు. నేదురి ప్రేమలత నర్సయ్య సర్పంచిగా బాధ్యతలు చేపట్టి గ్రామంలోని ప్రతి వర్గానికి న్యాయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నేదురి ప్రేమలత నర్సయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన బాలరాజు పల్లి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మహిళలు, యువత, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ సర్పంచిగా బాధ్యతాయుతంగా పని చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

## సర్పంచ్ అభ్యర్థి ని బిచ్చగాళ్లంటూ అవమానాలు

- ఇస్లాంపూర్ సర్పంచ్ అభ్యర్థి భీములు ఆవేదన
- భేడ బుడగ జంగాల సంఘాల తీవ్ర నిరసన, ఉద్యమానికి పిలుపు




**చట్టం, తూప్రాన్;** తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భేడ బుడగ జంగాల భీములు తీవ్ర మనస్తాపంతో ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ గా పోటీ చేస్తే "బిచ్చగాళ్లకు ఓటు వేస్తారా?" అంటూ ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో ఎన్నికల ప్రచార సమయంలో మాజీ సర్పంచ్ భర్త జంగం రమేష్, "బిచ్చగాళ్లు కూడా పోటీ చేస్తారా? వారికి మీరు ఓట్లు వేస్తారా?" అంటూ మాట్లాడటం తీవ్రంగా బాధించిందని భీములు తెలిపారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతూ, అవి తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము బిచ్చగాళ్లమని ముద్రవేసినా, ఆత్మాభిమానంతో, కష్టపడి జీవనం సాగిస్తున్నామని భీములు స్పష్టం చేశారు. తమ వద్ద డబ్బులు లేవని, కాయకష్టం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో డబ్బు ప్రభావం పెరుగుతోందని పేర్కొంటూ, కుటుంబ సభ్యులతో కలిసి మోకాళ్లపై కూర్చుని "మా వద్ద డబ్బులు లేవు... దయచేసి మాకు ఓట్లు వేయండి" అంటూ ప్రజలను వేడుకోవడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన యావత్ తెలంగాణ రాష్ట్ర భేడ బుడగ జంగాల సంఘాలు, ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శారదల భీములుకు మద్దతుగా నిలుస్తున్నట్లు ప్రకటించాయి. జంగం రమేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై సుమోటోగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. తమ డిమాండ్లు నెరవేరే వరకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని భేడ బుడగ జంగాల సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ ఘటన గ్రామంలో రాజకీయంగా, సామాజికంగా తీవ్ర చర్చకు దారి తీసింది.

## కమీషనరేట్ లో రెండో విడుత ఎన్నికలు జరిగే మండలాలలో 163 బిఎన్ఎస్ఎస్ అమలు



**చట్టం రామగుండం కమీషనరేట్:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లో తేది 14122015 నాడు గ్రామ పంచాయతీ ఎన్నికలు ఫేజ్II సందర్బంగా ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ఉత్తర్వులు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా జారీ చేశారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ రెండోవ విడత పాలకుర్తి, అంతర్గం, జూలపల్లి, ధర్మారం మండలాలలో మంచిర్యాల జోన్ పరిధిలో బెల్లంపల్లి , కన్నెపల్లి, భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్ , వేమనపల్లి మండలాలలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పైన తెలియజేసిన ప్రాంతాలలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుంది.రామగుండం కమిషనరేట్ పరిధిలో 5 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడకూడదని, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాన్ని నిర్వహించాలి. ఇట్టి ఉత్తర్వులు 12.12.2025 ఉదయం 05:00 గంటల నుండి 14.12.2025 ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లడి వరకు అమలులో ఉంటుంది. ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడును అని రామగుండం పోలీస్ కమీషనర్ తెలపడం జరిగింది.

## రెండో విడత స్థానికపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరగాలి : జిల్లా ఎస్పీ



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండో విడత స్థానిక పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించి కీలక సూచనలు జారీ చేశారు. చిట్యాల, టేకుమట్ల, భూపాలపల్లి, పలిమెల మండలాల పరిధిలో ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సుమారు 600 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిరంతర గస్తీ నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్ఎస్), 2023లోని సెక్షన్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, కార్యకర్తలు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలీస్ శాఖకు సహకరించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న మార్షల్ దుర్గం నగేష్

**సామాజిక సేవలో మార్షల్ దుర్గం నగేష్కు అంతర్జాతీయ గుర్తింపు**




**చట్టం రామగుండం :** తెలంగాణకు చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ సామాజిక కార్యకర్త మార్షల్ దుర్గం నగేష్ (నాగేశ్వరరావు) కు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. సామాజిక సేవ రంగంలో ఆయన చేసిన విశిష్ట కృషికి గాను అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆయనకు "డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్" గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేసింది. శనివారం యూనివర్సిటీ వార్షిక కాన్వొకేషన్ సందర్భంగా చెన్నైలో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, చైర్మన్ డా. పి. మాన్యువెల్ చేతుల మీదుగా ఈ గౌరవాన్ని అందుకున్నారు. విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, హక్కుల సాధన, సామాజిక న్యాయం రంగాల్లో గత రెండు దశాబ్దాలుగా దుర్గం నగేష్ చేస్తున్న సేవలను యూనివర్సిటీ ప్రతినిధులు ప్రశంసించారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. ఈ గౌరవం తనకు మాత్రమే కాకుండా సమాజ మార్పు కోసం శ్రమిస్తున్న ప్రతి సేవాకారునికి లభించిన గుర్తింపని అన్నారు. తనకు సహకరించిన యూనివర్సిటీ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, సమతా ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయనను అభినందించారు.

## దళితవాడలకు మౌలిక వసతులు కల్పించాలి

- స్వతంత్రం వచ్చిన మారని దళితుల తలరాతలు
- అభివృద్ధికి నోసుకొని దళిత వాడలు
- 20 వార్డుల్లో పర్యటిస్తాం దళితుల సమస్యలపై ఉద్యమిస్తాం
- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల్ని సాధిస్తాం



**చట్టం, భద్రాది కొత్తగూడెం ప్రతినిధి :** ప్రజా సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అందు హరీష్ ప్రకటన విడుదల చేస్తూ స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలైనా ఎక్కడ ప్రజా సమస్యలు దళిత ఓడల్లో మౌలిక వసతులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నది చందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. పేదల బతుకులు మారలేదని ప్రతి ఒక్క మనిషికి భూమి విద్య ఉద్యోగం కలిగి ఉండాలని అది రాజ్యాంగం కల్పించిన హక్కని పేదవాడు పేదవాడు గానే ఉంటున్నారని ఉన్నవాడు ఉన్నవాడు లాగే ఉంటున్నారని 15% ఉంటున్న దళితులు అభివృద్ధికి నోస్కోవట్లేదని ఆయన ఆవేదన చెందారు కనీసం ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కూడా కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ఊర్లో డ్రైనేజీలు రోడ్లు లేవని వాటిని కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపట్లేదని ఆయన తెలిపారు. పేద పల్లెల్లోన పేద వార్డుల్లోన స్లమ్ ఏరియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఉండే ఏరియా అయిన ఏ ఎం సి కాలనీ లో డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్నారని హామీలకు పరిమితం అవుతున్నాయని ఆయన ఆవేదన చెందారు. అనేక ప్రజా సమస్యల పైన ప్రజాసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని అవసరమైతే నిరాహార దీక్షలు కూడా చేస్తామని సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన సర్పంచ్ లకు వార్డు మెంబర్లకు, సన్మాన కార్యక్రమం

**చట్టం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** బూర్గంపహాడ్ మండలంలోని సారపాక పుష్కారవనం ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గెలుపొందిన సర్పంచ్ మరియు వార్డ్ మెంబెర్స్ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో TNTUC రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, ఐటీసీ TNTUC అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాల్లూరి జగదీశ్వర్ రావు, TNTUC రాష్ట్ర నాయకులు గల్లా నాగభూషణం పాల్గొని విజయం సాధించిన సర్పంచ్‌లు, వార్డ్ మెంబెర్స్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకమని, గ్రామ స్థాయి పాలన బలోపేతం కావాలంటే సర్పంచ్‌లు, వార్డ్ మెంబెర్స్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. కార్మికుల, పేదల, రైతుల సంక్షేమానికి అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలులో ప్రజాప్రతినిధులు చురుకుగా వ్యవహరించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, ఐటీసీ TNTUC నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటేలా జరిగిన ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ప్రాధాన్యం సంతరించుకుంది.

# కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి

- గ్రామ అభివృద్ధికి సహకరించండి
- సర్పంచ్ అభ్యర్థి శాతరాశి సనత్ కుమార్



**చట్టం /పరకాల:** అలియాబాద్ గ్రామ వీధుల్లో అడు గడుగునా ఆత్మీయత వెల్లువెత్తింది. మీ ఇంటి బిడ్డగా, అన్నగాతమ్ముడిగా ప్రతి గడప తొక్కుతూ శాతరాశి సనత్ కుమార్ ఓటు అడిగారు. రాజకీయ నాయకుడిగా కాదు... మీ మధ్య పుట్టి, మీతోనే పెరిగిన ఒక సాధారణ గ్రామస్తుడిగా ఆయన ప్రజలను హృదయ పూర్వకంగా కోరారు. "మీ కష్టాలు నాకు తెలుసు... మీ కన్నీళ్లు నాకు కనిపిస్తున్నాయి. ఈ గ్రామం నా ఊపిరి. అలియాబాద్ అభివృద్ధి నా కల. మాటలకే కాదు పనితోనే నేను మీకు న్యాయం చేస్తాను" అంటూ ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన పాలన, నిజాయితీ, పారదర్శకతతో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఒక అవకాశం ఇవ్వాలని వేడుకున్నారు. అన్నగా ఆదరించి, తమ్ముడిగా ఆశీర్వదించి, మీ ఆశల ప్రతినిధిగా నిలబెట్టాలని కోరుతూ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అలియాబాద్ ప్రజలకు ఆయన హృదయ పూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**చట్టం /పరకాల:** నడికూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. కంఠాత్మకూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొనుగంటి తిరుపతి, వార్డు మెంబర్ల గెలుపు కోసం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన తెలిపారు. రామకృష్ణాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పెండ్లి లక్ష్మీ రాజు, వార్డు మెంబర్లకు మద్దతుగా రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**చట్టం /పరకాల ;** నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండలంలోని హౌస్ బుజుర్గ్, కామారం,గూడెప్పాడ్ ,అగ్రంపాడు మరియు నాగయ్య పల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్,వార్డుల అభ్యర్థుల గెలుపు కోసం ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశాల్లో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడ అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగినా పట్టణం



**చట్టం ఆర్మూర్:** హరిహరసుతుడు ధర్మశాస్త్ర శ్రీ అయ్యప్ప శరణు ఘోషలతో ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని వీధుల్లో వాడ వాడ అయ్యప్ప చరణాలతో అట్టహాసంగా ఊరేగింపుగా అరట్టు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం రోజు ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని జంబీ హనుమాన్ ఆలయ ప్రాంగణం నుండి మొదలైన శోభాయాత్ర పాత బస్టాండ్, గోల్ బంగ్లా, జమ్మన్ జట్టి గల్లి, ఆలూర్ గైని, కింది బజార్, లక్ష్మీనారాయణ మందిర్ నుండి తిరిగి జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణము వరకు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అరట్టు ఉత్సవం సందర్భంగా కన్నె స్వాముల చేత నిర్వహించే జ్యోతి ఊరేగింపు అవకాశాన్ని గాండ్ల లింగా రెడ్డి, కన్నె స్వామికి దక్కింది. అనాధ రక్షకుడు, ఆపద్బాంధవుడు హరిహరసుతుడు శ్రీ అయ్యప్ప స్వామికి భక్తులు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలుకుతూ స్వామివారికి పూజలను జరిపారు. ఊరేగింపు కొనసాగుతున్న వీధుల గుండా కన్నె, కత్తి, గంటా, గదా, పేరు, గురు స్వాములు స్వాములు పేట తుళ్ళి ఆడుతూ స్వామివారి ఊరేగింపును అట్టహాసంగా కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని గురుస్వామి నగేష్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు పెంట జలంధర్, పుట్టి మురళి, ఆర్మూర్ సర్వ సమాజ్ అధ్యక్షులు కొట్టాల సుమన్, అయ్యప్ప సేవా సమితి గౌరవ అధ్యక్షులు జనర్ధన్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా గురు స్వామి నగేష్ శర్మ, ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు పెంట జలంధర్ లు మాట్లాడుతూ అరట్టు, అయ్యప్ప ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు, మాలాధారణ స్వాములు హాజరై విజయవంతం చేస్తున్నారని చెప్పారు. రానున్న సంవత్సరం మరింత ఘనంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి చక్రస్నానం, యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ రేగుల్ల సత్యనారాయణ, ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి ఉపాధ్యక్షులు మీసాల రాజేశ్వర్, కోశాధికారి చేపూర్ ధనుంజయ్, ఆర్మూర్ సొసైటీ వైస్ చైర్మన్ నర్మే నవీన్, గురుస్వాములు పుప్పాల గిరి, నూతుల శ్రీనివాస్ రెడ్డి, గాజా రెడ్డి నర్సారెడ్డి, ధన్పాల్ శివ, మీసాల మహేష్, మీసాల రవి, దొడ్ల గోపాల్, సురేష్ సదాక్ వినోద్, పూల నరసయ్య, ద్యాగ ఉదయ్, సతీష్, రాహుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మారంపల్లి గ్రామాభివృద్ధికి అవకాశం ఇవ్వండి



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేశ్వర్ మండలం మారంపల్లి గ్రామాభివృద్ధికి సేవ చేసే అవకాశం ఇవ్వండి అంటున్న మారంపల్లి గంగాధర్, బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలంటున్నారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధే నా ధ్యేయం, ప్రజాసేవే నా లక్ష్యం అవినీతి రహిత గ్రామ సమాజ నిర్మాణానికి ఓటే మీ ఆయుధం అన్నారు. నన్ను గెలిపిస్తే గ్రామంలోని అమ్మవార్ల ఆలయాల నిర్మాణం, అభివృద్ధికి ప్రత్యేక కృషి, సోలార్ విద్యుతీకరణకు, బ్యాంక్ రుణాలపై సబ్సిడీ పొందేందుకు చర్యలు, వృద్ధులు, వికలాంగులు, అర్హులైన వారికి పెన్షన్లు & సీఎం ఆర్ఎఫ్ సకాలంలో అందేలా చర్యలు, గ్రామానికి అత్యవసరమైన బైపాస్ రోడ్డుతో పాటు డొంకేశ్వర్ వరకు డబుల్ తారు రోడ్డు నిర్మాణానికి కృషి, వ్యవసాయ దారులకు కల్లాలు ఏర్పాటు, గిడ్డంగి నిర్మాణానికి చర్యలు, పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతికి పూర్తి సహకారం, గ్రామ యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు గ్రామ గ్రంథాలయం ఏర్పాటు, బ్యాంకుకు సొంత భవనం మంజూరుకు కృషి, బస్సు షెల్టర్ నిర్మాణానికి చర్యలు, ప్రతి వాడలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, శుభ్రమైన డ్రైనేజీ వ్యవస్థ, సీసీ కెమెరాల మరమ్మతులు, అవసరమైన చోట కొత్త కెమెరాల ఏర్పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా ప్రత్యేక చొరవ, అసంపూర్తిగా ఉన్న సంఘ భవనాల పూర్తి, మహిళా సంఘాల బలోపేతం, గ్రామాభివృద్ధిలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, ప్రజలను భాగస్వాములుగా చేస్తాం, 24/7 ప్రజలకు అందుబాటులో ఉండే సర్పంచ్‌గా సేవలు అమలు చేసి అభివృద్ధి కొరకై పాటు పడత అన్నారు.

# రెండోవ విడత పంచాయితీ ఎన్నికలకు భారీ బందోబస్తు

- శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం
- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ



**చట్టం రామగుండం కమీషనరేట్:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ పరిధిలో రెండో విడుత పాలకుర్తి , అంతర్గం , జూలపల్లి , ధర్మారం 04 మండలాలలో 73... గ్రామపంచాయతీలు .97.. పోలింగ్ కేంద్రాలలో, .684.. పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో .. బెల్లంపల్లి , కన్నేపల్లి , భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్, వేమనపల్లి 07 మండలాలలో..114. గ్రామపంచాయతీలు,112.... పోలింగ్ కేంద్రాలలో,724 పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1680... మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు1161...., క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు..519 కలవు.

**.రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు**

డీసీపీ - 02 , ఏసీపీ - 07, సీఐలు - 30, ఎస్ఐలు - 95, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు- 270, కానిస్టేబుళ్లు - 520, హోం గార్డులు - 240, ఆర్మడ్ సిబ్బంది -190, క్యూఆర్టీ టీమ్స్ - 32, రూట్ మొబైల్ పార్టీలు - 62, మిగతా సిబ్బంది, సుమారు 200, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.కమిషనరేట్ పరిధిలో రెండో విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశాం. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం. అనుమానిత వ్యక్తులను బైండోవర్ చేశాం. చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశాం. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, స్థానిక పోలీస్, డయల్ 100కు సమాచారం ఇవ్వాలి. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి అని సీపీ తెలిపారు. పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కమిషనరేట్ లో ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందని సీపీ అన్నారు.

# ఎన్నికల కక్ష మారణాయుధాలతో దాడి – నలుగురు వ్యక్తుల అరెస్ట్



**వీరన్న గుట్టలో గ్రామపంచాయతీ ఎన్నికల వివాదంపై కేసు నమోదు**

**చట్టం నిజామాబాద్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో సహకరించలేదనే కారణంతో రెంజల్ మండలం వీరన్న గుట్టలోని నూర్ మసీద్ వద్ద మారణాయుధాలతో దాడికి పాల్పడిన నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు బోధన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రకటించింది. డిసెంబర్ 11న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి రిజ్వానా బేగంకు మద్దతు ఇవ్వలేదనే కక్షతో ఈ దాడి జరిగింది. డిసెంబర్ 12, 2025 మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వీరన్న గుట్ట గ్రామంలోని నూర్ మసీద్ లో ప్రార్థనలు ముగిసిన తర్వాత జామీలుద్దీన్, అఫ్సర్ మరియు హైమద్ లపై నిందితులు దాడి చేసి గాయపరిచారు. అభ్యర్థి రిజ్వానా బేగం కొడుకులైన ఇబ్రహీం, అబూబకర్ సహా అనుచరులు ముందస్తు ప్రణాళికతో హుండాయ్ వెర్నా కారులో మారణాయుధాలు కత్తులు, ఐరన్ రాడ్, కర్రలు తీసుకొని వచ్చి దాడికి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నలుగురు ప్రధాన నిందితులు 1. షేక్ ఇబ్రహీం, 2. అబూబకర్ సిద్దిక్, 3. షేక్ వాజీద్ అహ్మద్, 4. మహ్మద్ ఆవాస్ లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మిగతా నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఏసీపీ కార్యాలయం తెలిపింది. దాడికి ఉపయోగించిన కారు, రెండు కత్తులు, ఐరన్ రాడ్, కర్రలు, నాలుగు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ పత్రికా సమావేశంలో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ డి. విజయ్ బాబు, రెంజల్ ఎస్ఐ కె. చంద్రమోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నన్ను ఆదరించిన హరిశ్చంద్రు తండా ప్రజలకు ధన్యవాదాలు

- మీ నమ్మకాన్ని వమ్ము చేయ్యము
- మీ ఆశయ సాధనకు ప్రతి నిత్యం కృషి చేస్తాం
- హరిశ్చంద్రుతండా సర్పంచ్ - బోడ సుమీత్ర విరన్న నాయక్





**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** గూడూరు మండలంలోని నూతన గ్రామపంచాయతీ హరిచంద్ర తండా గ్రామ ప్రజలు తనపై ఉంచిన అపార నమ్మకానికి హరిచంద్ర తండా సర్పంచ్ బోడా సుమిత్ర వీరన్న నాయక్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.


**మీ నమ్మకాన్ని వమ్ము చేయ్యము**

తనపై నమ్మకంతో తమను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన హరిచంద్ర తండా గ్రామ ప్రజల నమ్మకాన్ని ఎప్పుడు వమ్ము చేయమని సర్పంచ్ బోడా సుమిత్ర వీరన్న నాయక్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ నూతన గ్రామ పంచాయతీ కి మరో నూతన వరువడిని సృష్టించి గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని సర్పంచ్ సుమిత్ర వీరన్న నాయక్ అన్నారు. మీ ఆశయ సాధన కోసం కృషి చేస్తాం గ్రామ అభివృద్ధి తోపాటు గ్రామ ప్రజల ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామని సర్పంచ్ సుమిత్ర వీరన్న నాయక్ అన్నారు. ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారం కోసం ముందుంటామని గ్రామ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ వారికి ఎటువంటి కష్టనష్టాలు జరగకుండా కాపాడుకుంటామని ధీమాను వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రధానంగా రైతులకు ఉన్నటువంటి సమస్యను పరిష్కరిస్తామని అదేవిధంగా రైతులకు నీటి కష్టాలు లేకుండా పంట అభివృద్ధి కోసం పాటుపడతామని అన్నారు. గ్రామాలలో యువతను సన్మార్గంలో నడిచే విధంగా యువత బాధ్యతను గుర్తుచేసే విధంగా సహకరిస్తామని తమ గెలుపుకు సహకరించినటువంటి గ్రామ యువకులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**కొత్తతండ వాసుల ఋణం తీర్చుకోలేనిది -బోడ రాజు నాయక్**


నూతన గ్రామపంచాయతీ హరిచంద్ర తండా సమీపంలో ఉన్న కొత్తతండా వాసులకు నన్ను ఆదరించిన అమ్మ అక్కలకు యువతరానికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని స్వతంత్ర అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిచిన వార్డు మెంబర్ బోడ రాజు నాయక్ అన్నారు. తండా అభివృద్ధి కోసం తప్పకుండా కృషి చేస్తానని గ్రామాలలో వచ్చే నిధులను మొదటగా తమ తండాకు కేటాయించేలా కృషి చేస్తానని బోడ రాజు నాయక్ తెలిపారు. వార్డు మెంబర్ గా గెలుపొందిన తనను ఆదరించిన బోడ సుమిత్ర వీరన్న నాయక సమక్షంలో తండా యోగక్షేమాలతో పాటు తండా అభివృద్ధి కోసం పాటుపడతానని ధీమాను వ్యక్తం చేశారు. తమ గెలుపును ఆదరించి గ్రామానికి ఉపయోగపడే వ్యక్తుల గుర్తించి మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది అని అన్నారు. తనపై నమ్మకంతో వార్డ్ మెంబర్ గా గెలిపించిన తండావాసులకు అనునిత్యం అందుబాటులో ఉంటి తండా అభివృద్ధి కోసం పాటుపడతానని బోడరాజు నాయక్ అన్నారు.

# పోలింగ్ స్టేషన్లను సందర్శించిన భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా చిట్యాల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు అభ్యర్థులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

# గ్రామాభివృద్ధికి సేవ చేసే అవకాశం ఇవ్వండి



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండలం సిద్ధాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో ఉంగరం గుర్తుతో పోటీ చేస్తున్న ఈర్పు మహేష్, సమ సమాజ స్థాపనయే నా సంకల్పం, ప్రేమే లక్ష్యం, సేవే మార్గం, జై శ్రీరామ్ అనే నినాదంతో గ్రామ ప్రజలను తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు సహా అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, పెన్షన్లు, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలోనే సిద్ధాపూర్ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఒకప్పుడు దేశంలోనే మొట్టమొదటి ఇంటర్నెట్ గ్రామంగా గుర్తింపు పొందిన సిద్ధాపూర్ ను, మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరి సహాయ సహకారాలతో, సామరస్య పూర్వకంగా గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. ఉంగరం గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి ఈర్పు మహేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని సిద్ధాపూర్ గ్రామ ప్రజలను వేడుకుంటున్నాను అన్నారు.

# సంక్షేమ పాలనకు భరోసా ఇస్తా! అవకాశం ఇవ్వండి



**చట్టం ఆర్మూర్:** సంక్షేమ పాలనకు భరోసా ఇస్తా! అవకాశం ఇవ్వండి, లేడీస్ పర్సు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మారంపల్లి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేసిన సర్పంచ్ అభ్యర్థి పొట్టవత్రి జనార్దన్, ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతిఅర్హులందరికీ, గ్రామంలో ప్రతి కుటుంబానికి సంపూర్ణంగా అందేలా అమలు చేస్తానని స్పష్టంగా ప్రకటించారు. సీసీ రోడ్లు, పక్కా డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులతో పాటు కుల సంఘాల అభివృద్ధి, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, యువత సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తానన్నారు. అవినీతి లేని, పారదర్శక పరిపాలనతో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ మారంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. లేడీస్ పర్సు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# గంగాసముందర్ గ్రామాభివృద్ధికి సేవ చేసే అవకాశం కలిపించండి

**ఉంగరం గుర్తుతో సర్పంచ్ భరిలో తొగరి గంగామణి**



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని గంగాసముందర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి ఉంగరం గుర్తుతో పోటీ చేస్తున్న తొగరి గంగామణి, గ్రామాభివృద్ధికి సంక్షేమ పథకాలే ప్రధాన ఆధారమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్ల పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పాఠశాలలు, అంగన్‌వాడీల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులు, యువత సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, పారదర్శక పాలనతో గంగాసముందర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. ఉంగరం గుర్తుకే ఓటు వేసి తొగరి గంగామణి ని భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు.

# అనుభవం, అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

**జి.జి నడుకుడా సర్పంచ్ రేసులో బట్టు సంజీవ్ రాజ్**



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేశ్వర్ మండలం జి.జి నడుకుడా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బట్టు సంజీవ్ రాజ్, కత్తెర గుర్తుతో బరిలోకి దిగారు. గతంలో గ్రామాభివృద్ధి కోసం పనిచేసిన అనుభవంతో పాటు రాజకీయ అవగాహన కలిగిన నాయకుడిగా గ్రామ ప్రజల్లో విశ్వాసం సంపాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో విద్య, వైద్యం రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని, అలాగే పెన్షన్లు, రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో అందేలా కృషి చేస్తానని గట్టిగా హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతానన్నారు. అన్ని వర్గాలను కలుపుకుని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. గ్రామ భవిష్యత్తు కోసం కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం.. స్పాట్ లోనే నలుగురు దుర్మరణం

**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** రోడ్డు ప్రమాదంలో స్పాట్ లోనే నలుగురు దుర్మరణం పాలైన హృదయ విచారక ఘటన మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల పరిధిలో ఇవాళ రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగీ గ్రామానికి చెందిన లింగమయ్య, సాయమ్మ, సాయిలు, మానసలు పంచాయతీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు బైక్ పై స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే వారి బైక్ కోలపల్లి గ్రామ శివారులోకి రాగానే గుర్తు తెలియని ఓ వాహనం వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో నలుగురు తీవ్ర గాయాలతో రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయి తీవ్ర గాయాలతో స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల సమాచారం మేరకు పెద్ద శంకరంపేట పీఎస్ పరిధిలోని ఎస్సై ప్రవీణ్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ మేరకు వారు కేసు నమోదు చేసుకుని మృతుల కుటుంబాలకు సమాచారం అందజేసే పనిలో నిమగ్నమయ్యారు.

